క్లుప్తంగా

నేటి నుంచి దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు


ఆకివీడులో పెద్దింటమ్మ

ఆకివీడు: దేవీ శరన్న వరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కాను న్నాయి. ఆలయాల వద్ద చలువ పందిళ్లు, విగ్రహాలు ఏర్పాటు చేశారు. స్థానిక పెద్దింటమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు చేయనున్నట్టు ఆలయ చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, కార్యనిర్వాహణాధికారి సాగి శ్రీనివాస రంగరాజు శనివారం తెలిపారు. ఆదివారం అమ్మవారిని బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులు పూజిస్తారని తెలిపారు. స్థానిక వనువులమ్మ, రాజరాజేశ్వరి సహిత మార్కండేయేశ్వరస్వామి, పుంతలో ముసలమ్మ, మాదివాడ ఆలయం, దుంపగడప రైల్వే గేటు వద్ద, గాంధీనగర్ ప్రాంతాల్లో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆయా ప్రాంతాలను విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

విద్యాసామగ్రి అందజేత

భీమవరం అర్బన్: దాతలు అందించిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, దాత వీవీఆర్ హనుమంతరావు అన్నారు. భీమవరం మండలంలోని లోసరి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో దాత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వీవీఆర్ హనుమంతరావు ఆర్థిక సహకారంతో విద్యార్థులకు విద్యాసామగ్రి, పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోనేళ్ల కృష్ణమూర్తి, టి.జెరూషా, వి.విఠల్ పాల్గొన్నారు.

నేడు కలిగొట్లలో బ్రిడ్జి ప్రారంభం


కలిగొట్లలో ప్రారంభం కానున్న బ్రిడ్జి

ఉండి: ఉండి మండలం కలిగొట్లలో రైతులు, దాతల సహకారంతో వెంకయ్య వయ్యేరుపై నిర్మించిన సద్గుణాంబ బ్రిడ్జిని ఆదివారం ఉదయం ప్రారంభించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. బ్రిడ్జిని వేగేశ్న అనంతకోటిరాజు (రాజు వేగేశ్న ఫౌండేషన్) ప్రారంభిస్తారని, ముఖ్య అతిథులుగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు పుప్పాల వాసుబాబు, మంతెన రామరాజు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే వీవీ శివరామరాజు, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ హాజరవుతారని పేర్కొన్నారు.

మావుళ్లమ్మ ఆలయంలో చండీహోమం


శ్రీమావుళ్లమ్మవారి ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా శనివారం చండీహోమం నిర్వహించారు. 80 మంది దంపతులు పాల్గొని హోమాన్ని నిర్వహించారని ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. శ్రీమావుళ్లమ్మ వారికి భక్తులు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కులం పేరుతో దూషించారంటూ ఫిర్యాదు

సాక్షి, భీమవరం: వంటసామాగ్రి విషయంలో ప్రశ్నించినందుకు కులం పేరుతో దూషించారంటూ ఎరిచర్ల సుందరరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు భీమవరం టుటౌన్ సీఐ జి శ్రీనివాస్ శనివారం చెప్పారు. భీమవరం రూరల్ మండలం రాయలం గ్రామంలో వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన నిర్వహించగా షామియానలోని గిన్నె కన్పించలేదు. దీనితో గిన్నె ఏమైందంటూ సుందరరాజు అడగడంతో వీరమళ్ల శ్రీను మరో ఐదుగురు కలిసి కులం పేరుతో దూషించడమేగాక దాడి చేశారంటూ బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

తమ్ముడిపై అన్న దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అన్నదమ్ములు ఆస్థి విషయంలో గొడవ పడటంతో పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం గొల్లవానితిప్ప గ్రామానికి చెందిన కొయ్యల గడ్డ ఏడుకొండలు, తన అన్నయ్య సత్యనారాయణకు గతంలో ఆస్థి విషయమై తగాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కొయ్యల గడ్డ ఏడుకొండలు తలపై తన అన్నయ్య సత్యనారాయణ వదిన సూర్యకాంతం కొట్టి గాయపచడంతో భీమవరంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు ఏడుకొండలు ఫిర్యాదు మేరకు ఏఎస్సై డి.సంజీవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అందరివాడు ముఖ్యమంత్రి జగన్

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


ఏపీకి జగనే ఎందుకు కవాలి కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఆకివీడు: అభివృద్ధి, సంక్షేమం, సంపూర్ణ ఆరోగ్యం, ఉద్యోగ భద్రత, అవినీతి రహిత పాలన సాగిస్తోన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరివాడని, అందుకే మళ్లీ సీఎంగా జగనే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. స్థానిక రైస్ మిల్లర్స్ భవనంలో శనివారం ఏర్పాటుచేసిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా క్యాలండర్ రూపొందించుకుని సంక్షేమ పథకాల్ని జగన్ అమలు చేస్తున్నారని వివరించారు. నాలుగున్నరేళ్లుగా సచివాలయ పరిధిలో లబ్ధి పొందిన ప్రజల జాబితా ఉంటుందని చెప్పారు. ప్రతి కుటుంబంలో రూ.5 లక్షలకు తక్కువ కాకుండా సంక్షేమ పథకాలు, ప్రతి గ్రామంలో రూ.5 కోట్లకు తక్కువ కాకుండా అభివృద్ధి పనుల్ని ప్రభుత్వం పూర్తి చేసిందని వివరించారు. పథకాలతో ప్రజలకు జరిగిన మేలును తెలియజేశారు. ఆరోగ్య సురక్ష, శాశ్వత భూ హక్కు పథకం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని అన్నారు. జగన్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పీవీఎల్ పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు 600 వాగ్దానాలు చేసి అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అన్యం శ్రీను, గుండా సుందరరామనాయుడు, జేసీఎస్ కన్వీనర్లు పుప్పాల పండు, శిరపు శ్రీనివాస్, కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్, అంబటి రమేష్, గాలి సామ్రాజ్యం, వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

సామాజిక సేవలు అభినందనీయం


భీమవరంలో కోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: కుల సంఘాలు సొంత కార్యక్రమాలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం అన్నారు. భీమవరం కాపు అఫీషియల్, ప్రొఫెషనల్స్ (కోపా)ఆధ్వర్యంలో శనివారం భీమవరం బ్యాంకు కాలనీలోని సుంకర బ్రహ్మయ్య–సుబ్బమ్మ కల్యాణ మండపంలో ఆంధ్ర, తెలంగాణ కాపు విద్యార్థులకు ఎన్నారై సహకారంతో మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉభయతెలుగు రాష్ట్రాల్లో మొత్తం 70 విద్యార్థులకు ఎన్నారై సంస్థ మన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (మాత) తరుపున ఒక్కొక్కరికి 150 డాలర్లు, ఆల్ ఇండియా తెలగా బలిజ కాపు సంఘం సహకారంతో ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఆంధ్ర, తెలంగాణ తెలగా, బలిజ, కాపు సంఘం అధ్యక్షుడు యర్రపోతు ప్రభాకరరావు మాట్లాడుతూ మాతా సంస్థ సహకారంతో రాష్ట్ర కాపు సంఘం సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంఘం తరపున విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లతో పాటు భవన నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. భీమవరం సంఘం అధ్యక్షుడు యర్రంశెట్టి హరినాథ్ మాట్లాడుతూ భీమవరంలో 1995 నుంచి విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్స్ అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చలమలశెట్టి సునీల్, అల్లు పీర్లస్వామి, ఆరేటి వెంకట సత్యనారాయణ, తోట సుబ్బారావు, గుండా జయప్రకాష్‌నాయుడు, నందమూరి వెంకట సుబ్బారావు, దాయన సురేష్ చంద్రాజీ, కట్టిరెడ్డి సోమేశ్వరరావు, నల్లం చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి నిరుపేదల సమస్య


కలెక్టర్ ప్రశాంతికి మొక్క అందిస్తున్న పెదకాపవరం ప్రజాప్రతినిధులు

ఆకివీడు: ఆకివీడు మండలం పెదకాపవరం గ్రామంలోని ఆర్అండ్‌బీ రోడ్డు ఆక్రమణల తొలగింపుతో నిరాశ్రయులైన నిరుపేదలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిను కోరినట్టు జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను) తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వారం రోజుల క్రితం రోడ్డు ఆక్రమణల తొలగింపుతో నిరాశ్రయులైన నిరుపేదలు అక్కడే ఆశ్రయం పొందుతున్నారని తెలిపారు. తాళ్లకోడులో సెంటు భూమి ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు హామీ ఇవ్వడంతో కొందరు బాధితులు అంగీకరించారని చెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో శనివారం మధ్యాహ్నం రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు గ్రామానికి వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎంపీపీ కఠారి జయలక్ష్మి, సర్పంచ్ ఊసల బేబీ స్నేతు, వైఎస్సార్ సీపీ గ్రామ నాయకుడు పాతపాటి శ్రీనివాసరాజు, గ్రామ అధ్యక్షుడు కఠారి రామకృష్ణ(రాము) ఉన్నారు.

శ్రీబాలా త్రిపుర సుందరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక మెంటేవారి తోటలోని శ్రీబాలత్రిపుర సుందరిదేవి అమ్మవారికి సంప్రదాయబద్ధంగా సంప్రోక్షణ, 25 రకాల పండ్ల రసాలతో, కాశీ గంగ జలాలతో అభిషేకాలు నిర్వహించారు. మద్దాల సత్యనారాయణ దంపతులు, కోయ త్రిమూర్తులు దంపతులతో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు వేద మంత్రాలతో నిర్వహించారు. అమవాస్య సందర్భంగా మద్దాల సతీష్ దంపతులతో చండీహోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం నుంచి అమ్మవారి దేవస్థానంలో దసరా నవ రాత్రులు మహోత్సవాలు నిర్వహిస్తున్నామని, ప్రతిరోజూ అమ్మవారికి అలంకరణ చేస్తున్నామని, భక్తులందరూ పాల్గొనాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు.

సుగుణరాజు సేవలు మరువలేనివి


సుగుణరాజు దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి నోడల్ అధికారి డాక్టర్ జి. సుగుణరాజు చేసిన వైద్య సేవలు మరువ లేనివని జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు (పెద్దబ్బు) అన్నారు. మండలంలోని తుందుర్రు గ్రామంలో పీహెచ్‌సీలో శనివారం నోడల్ అధికారి డాక్టర్ జి. సుగుణ రాజు, పీహెచ్‌సీ వైద్యాధికారిని జి. అరుణకుమారి దంపతులు బదిలీపై వెళ్లడంతో అభినందన సత్కార సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కాండ్రేగుల నరసింహరావు, ఆరేటి పెద్దబ్బులు మాట్లాడుతూ కరోనా సమయంలో నోడల్ అధికారిగా డాక్టర్ జి. సుగుణరాజు ఇతర వైద్య సిబ్బందితో చేసిన వైద్య సేవలు మరువలేనివని గుర్తు చేశారు. అనంతరం డాక్టర్స్ సుగుణరాజు, అరుణకుమారి దంపతులకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దా పోలు రాజు, జడ్డు తాతాలు, మైలా బత్తుల మోజేస్, మద్దా భాస్కరరావు, సర్పంచ్ సొడదాసి లలిత కుమారి, రావూరి లాజర్, అరేటి కాశీ జక్కంపూడి బాబ్జీ, కొట్టు త్రినాథ్, ఆరేటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కాళ్లకూరు వెంకన్నకు సప్తనదుల జలాభిషేకం


వెంకటేశ్వరస్వామి వద్ద కలశాలతో ప్రధాన అర్చకులు, పీవీఎల్ నరసింహరాజు

కాళ్ల: కాళ్ల మండలం కాళ్లకూరు స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సప్త నదుల జలాభిషేక మహోత్సవాల్లో భాగంగా నాలుగు రోజు శనివారం స్వామివారి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. గోదావరి, సరస్వతి, యమునా, గంగా, కృష్ణ, కావేరి, నర్మద నదుల నుంచి తీసుకొచ్చిన జలాలతో అభిషేకాలు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక హోమం నిర్వహించారు. తొలుత సప్త నది జలాలు, పవిత్రాలతో గ్రామంలో శోభయాత్ర నిర్వహించి అష్టోత్తర కలశార్చన గావించారు. శాంతి కళ్యాణం, అష్టోత్తర పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచీ భక్తులు బారులు తీరారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు, ఎమ్మెల్యే రామరాజులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ దండు వెంకట కృష్ణంరాజు, గ్రామ ఉప సర్పంచ్ నడింపల్లి ప్రదీప్ రాజు, సాదు శ్రీనివాస్, సాగిరాజు హరివర్మ, ఆలయ ధర్మ కర్తలు, గ్రామపెద్దలు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి మోకా అరుణ్ కుమార్, ధర్మకర్తలు, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలి


బైబిల్ పరీక్ష విజేతలతో నిర్వాహకులు

ఉండి: ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలని ఉండి పెదపేట సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ పేరిష్ పాస్టర్ రెవరెండ్ మానుకొండ ప్రసన్నకుమార్ అన్నారు. చర్చ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఉభయ గోదావరి జిల్లాల స్థాయిలో బైబిల్ పరీక్షకు 250 మంది హాజరైయ్యారని తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ధరనిజ, జి.కరుణ, లీలీరోజ్‌కు రూ.10 వేలు, రూ.7 వేలు, రూ.5 వేలు చొప్పున, మరో ఏడు గురికి రూ.వెయ్యి చొప్పున అందజేమన్నారు. కార్యక్రమంలో ప్రకాశరావు, చిరంజీవిరావు, వాసుపల్లి రవికుమార్, స్త్రీల సమాజం, యూత్, సండె స్కూల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా లారీ డ్రైవర్ వద్ద నగదు చోరీ

ఉండి: ఉండి గోరింతోట సమీపంలో లారీని ఆపి డ్రైవర్ నుంచి దౌర్జన్యంగా నగదు చోరీ చేసిన ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హెచ్‌సీఎల్ కెమికల్‌తో భీమవరం నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఉండి మండలం మహదేవపట్నానికి చెందిన రుద్రరాజు మురళీరాజుకు చెందిన లారీని గోరింతోట సమీపంలో శనివారం తెల్లవారుజామున ఆటోలో వచ్చిన ఐదుగురు వ్యక్తులు అడ్డుకున్నారు. డ్రైవర్ వేగి నగేష్‌ను లారీలో నుంచి బలవంతంగా బయటకు లాగి, భయపెట్టి అతని వద్ద నుంచి రూ.5 వేలు లాక్కున్నారు. ఐదుగురిలో ఒకరు తాను విలేకరినని ఎవరికైనా చెబితే అంతు చూస్తానని, కేసులు పెట్టిస్తానని భయభ్రాంతులకు గురిచేశారు. డ్రైవర్ నుంచి సమాచారం అందుకున్న యజమానికి వెంటనే లారీని ఆపిన స్థలానికి చేరుకున్నారు. దీనిని గమనించిన వారంతా ఆటోలో భీమవరం వైపు పరారయ్యారు. లారీని అడ్డగించిన వారిలో ఇద్దరు కడలి విజయ్‌కుమార్, జుత్తుగ చక్రవర్తి అనే వ్యక్తులని లారీ యజమాని ఫిర్యాదు చేశారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆకివీడు రూరల్ సీఐ కేవీవీఎన్ సత్యనారాయణ తెలిపారు.

దళితపేటలో డ్రెయిన్ నిర్మాణం


రామయ్యగూడెం దళితపేటలో నిర్మిస్తున్న డ్రెయిన్

ఆకివీడు: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో దళితపేటకు కొత్త రూపు వచ్చింది. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చినకాపవరం శివారు రామయ్యగూడెం దళితపేట వాసులు ఏళ్ల తరబడి మురుగు నీటితో దోమల బెడదతో పడుతున్న ఇబ్బందులను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పీవీఎల్ గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షలు కేటాయించారు. శనివారం డ్రెయినేజీ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ పనులను సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నవరం తదితరులు పరిశీలించారు. దళితపేట ప్రజలు పీవీఎల్‌కు కృతజ్ఞతలు చెబుతున్నారు.

నేడు 'ఏపీకి జగనే ఎందుకు కావాలి'

ఉండి: ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంపై స్థానిక ఏఎంసీ మార్కెట్ యార్డులో ఆదివారం మధ్యాహ్నం మండల, గ్రామ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లు, వైఎస్సార్ సీపీ శ్రేణులకు శిక్షణ ఇవ్వనున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ఆధ్వర్యంలో శిక్షణ ఏర్పాటుచేసినట్టు చెప్పారు.

నేటి నుంచి దసరా ఉత్సవాలు

భీమవరం(ప్రకాశం చౌక్): శ్రీరాంపురంలోని శ్రీ జగన్మాత కనకదుర్గ అమ్మవారి 32వ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం నుంచి 23 వరకూ నిర్వహిస్తున్నట్లు పెయింటర్స్ అండ్ ఆర్టిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్యోశుల మల్లిఖార్జునరావు, కార్యదర్శి లంకా నాగరాజు, ఉపాధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, కోశాధికారి పడమట దుర్గారావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు. ప్రతి రోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేస్తున్నామని తెలిపారు. 15న స్వర్ణకవచాలంకృత కనకదుర్గ, 16న లలితా త్రిపుర సుందరీ దేవి, 17న అన్నపూర్ణ దేవి, 18న మహాలక్ష్మి, 19న గాయత్రీ దేవి, 20న సరస్వతి దేవి, 21న విజయదుర్గదేవి 22న మహిషాసురమర్దని, 23న రాజ రాజేశ్వరి దేవిగా అలంకరణలు చేస్తామని తెలిపారు. 24న అమ్మవారి గ్రామోత్సవం, 30న అన్న సమారాధన జరుగుతుందని, భక్తులందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్రహ్మజ్యోసుల ప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ విప్ గ్రంధి పుట్టినరోజు వేడుకలు


కోడె వీరమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశంచౌక్): ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలు భీమవరం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పట్టణంలోని వార్డు వార్డున పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. ఆయా వార్డుల్లో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకలు, సేవా కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ యువ నాయకుడు గ్రంధి రవితేజ పాల్గొని పేదలకు అన్నదానం, రోగులకు పాలు, పండ్లు పంపిణీ, మొక్కలు నాటడం తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర బధిర పాఠశాలలో జేసీఎస్ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు (తాతరాజు) ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. 23వ వార్డులో బాలం శ్రీను, చిగురుపాటి రాజు, కళిరెడ్డి బాలాజి, రాధిక తదితర ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే వార్డులో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి పేదలకు వైద్య సేవలు అందించారు. 28 వ వార్డులో నాయకులు సుంకర బాబూరావు, కళ్యాణం సతీష్, చంటి, సింహాద్రి తదితరుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. వైఎస్సార్సీపీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో సుమారు 400 మందికి అన్నదానం చేశారు. 29వ వార్డు ప్రకాశ్ నగర్ యానాదుల కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకుడు గంటా సుందర్‌కుమార్ ఆధ్వర్యంలో వంద మంది యానాదులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మారోజు గణేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణ నిరాశ్రయ వసతి గృహంలోని నిరాశ్రయులకు, వృద్ధులకు అన్నదానాన్ని గ్రంధి రవితేజ చేతుల మీదుగా నిర్వహించారు. పార్టీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, నాయకులు కోడే యుగంధర్, నల్లం రాంబాబు, గాదిరాజు తాతరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, రేవూరి గోగురాజు, పిప్పళ్ల నాని, కరీముల్లా బాష, ఎస్‌కే అన్సారీ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా వారి అభిమానులు ప్రభుత్వాసుపత్రిలోని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ విభాగానికి అలపాటి తులసీ వెంకటరమణ రూ.25 వేలు విలువ గల పరికరాలు అందించడం అభినందనీయమని డీఎంఅండ్‌హెచ్ఓ ఉమా మహేశ్వరరావు అన్నారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో గ్రంధి రవితేజ పాల్గొని కేక్ కట్ చేసి ఆసుపత్రికి పరికరాలు అందించిన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం.వీరాస్వామి, డాక్టర్ రమామహేశ్వరి, అభివృద్ధి కమిటీ డైరక్టర్లు కొప్పర్తి వీర్రాఘవులు, పేరిచర్ల సత్యనారాయణరాజు, దాత ఆలపాటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఏఎంసీలో శనివారం సాయంత్రం రైతులను సన్మానించే కార్యక్రమాన్ని, పేదలకు చీరల పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏఎంసీ పాలకవర్గం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవితేజ మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా రైతులను సన్మానించే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, కోడే యుగంధర్, చెల్లబోయిన సూర్యప్రకాష్, కానుబోయిన వెంకటరమణ, వేంద్ర విజయ దుర్గ, అల్లూరి నాగవల్లి, పాలవెల్లిమంగా, మానేపల్లి నాగన్న బాబు, పేరిచర్ల సత్యనారాయణ రాజు, అన్సారి , కలిదిండి మురళీకృష్ణం రాజు, పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోడె యుగంధర్, విజయలక్ష్మి దంపతులు కోడె వీరమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కామక్షమ్మ ఆలయం వద్ద శనివారం సాయంత్రం సుమారుగా 300 మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే కాకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి ముందుకు తీసుకువెళ్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అని జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలంలో వెంప గ్రామంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సందర్భంగా శనివారం పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి కృష్ణంరాజు ఆర్థిక సహకారంతో 300 మందికి దుస్తులు, అన్నదానం నిర్వహించారు. తుందుర్రులో భారీ కేక్ కట్ చేసి అందరికి పంచారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కలిదిండి మురళీకృష్ణంరాజు, సానబోయిన త్రిమూర్తులు, బాపూజీ, బండి రాజు, చిలకపాటి ఆదాము, సానబోయిన సత్యనారాయణ, కోమటి రాంబాబు, నామన మహేష్ పాల్గొన్నారు. గొల్లవానితిప్పలో పీహెచ్‌సీలో రోగులను పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్లే వెంకటేష్, గుద్దటి రామారావు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: సమాజం పట్ల అవగాహన అభివృద్ధి కోసం దృష్టి ఉన్న నిజమైన నాయకుడు గ్రంధి శ్రీనివాస్ అని ఎమ్మెల్సీ కవరు శ్రీనివాస్ తెలిపారు. వీరవాసరం మండలంలో శనివారం భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు గ్రంధి రవితేజ చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేశారు. వీరవాసరం తూర్పు చెరువు సెంటర్లో సుమారు 700 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వీరవాసరం నవదూరు సెంటర్లో ఉన్న ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు ,బ్రెడ్లు పంపిణీ చేశారు. రాయకుదురు గ్రామ సచివాలయం వద్ద వలంటీర్లు కేక్ కట్ చేసి ఘనంగా గ్రంధి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. దూసనపూడి, నందమూరి గరువు, తోలేరు, అండలూరు, ఒడ్డుగూడెం, మత్స్యపురి, మత్స్యపురిపాలెం, బలుసుగొయ్యలపాలెం, తదితర గ్రామాల్లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు గ్రంధి రవితేజ, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గ నాగమల్లేశ్వరరావు, జే సి ఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, నాగరాజు వెంకట శ్రీనివాసరాజు ,పోలిశెట్టి సత్యనారాయణ ,చికెలే మంగతాయారు, గెడ్డం భారతి, నూకల కనకారావు ,గెడ్డం భాస్కరరావు, తోట భోగయ్య పాల్గొన్నారు.